నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి: 12 సంచిక: 111 బుధవారం, 18 సెప్టెంబర్ 2024 పేజీలు - 6 వెల : 3/-







## త్వరలో అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయం

### : మంత్రి శ్రీధర్ బాబు



కరీంనగర్, వాస్తవ తెలంగాణ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకుఫైబర్ నెట్‌వర్క్ అందుబాటులోకి తెచ్చి ఇంటర్నెట్ కనెక్షన్ల సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అనంతరం స్థానిక ఆర్అండ్‌బీ గెస్టు హౌస్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్‌ని విస్తరించి 20 ఎంబీ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ సదుపాయాన్ని అందించాలని ఐటీ శాఖ కృషి చేస్తోందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా సంగుపేట, నారాయణపేట జిల్లా మద్దూరు, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాలను ఫైలెట్‌గా ఎంపిక చేసుకున్నామని, ఈ గ్రామాల్లో పూర్తి స్థాయిలో నెట్‌వర్క్ విస్తరిస్తున్నామని చెప్పారు. ఈ ఫైలెట్ గ్రామాల్లో ప్రధానంగా కేబుల్ టీవీ సర్వీస్, కేబుల్ వర్చువల్ డెస్క్‌టాప్ కనెక్టివిటీ, 20 ఎంబీ అన్‌లిమిటెట్ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ, టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ మూడు గ్రామాల్లో 360 డిగ్రీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించి సీసీ కెమెరాలు అమర్చుతున్నామన్నారురెండు నెలల్లో పైలెట్ ప్రాజెక్టు పూర్తి చేసి అక్కడ ఎదురయ్యే మంచి చెడులను, సాంకేతిక పరమైన లోపాలను గుర్తించి, ఇంకా ఎలాంటి సదుపాయాలు కల్పిస్తే బాగుంటుందా అనే విషయాలను పరిశీలిస్తున్నామన్నారు.

## తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం1948 సెప్టెంబర్ 17న ఇదే హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. తెలంగాణ అంటే త్యాగం. ఆ త్యాగాలకు ఆధ్యుడు దొడ్డి కొమురయ్య. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని సీఎం రేవంత్ రెడ్డిఅన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సీఎం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆ నాటి సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నా. తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజు అన్నారు. ఈ శుభదినాన్ని ఎలా నిర్వచించుకోవాలన్న విషయంలో ఇప్పటి వరకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు విలీన దినోత్సవమని, కొందరు విమోచన దినోత్సవమని సంబోధిసత్తున్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయిం చాం. స్వప్రయోజనాల కోసం నాటి అమరుల త్యాగాలను పలుచన చేసేలా ప్రవర్తించడం సరికాదని ప్రజా ప్రభుత్వం భావించింది. అందుకే..ఈ శుభదినానికి ప్రజా కోణాన్ని జోడిస్తూ..'ప్రజా పాలన దినోత్సవం' గా నా వ ు క ం ణ ం చేశామన్నారు. తెలంగాణ ఫ్యూచర్ స్టేట్‌గా మాత్రమే కాదు%ా% క్లీన్ స్టేట్‌గా కూడా ఉండాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయి. నాలుగు కోట్ల ప్రజల



స ం క్షే మ ం వే ం గీటురాయిగా పాలన ఉ

ంటుందన్నారు.

# వరద బాధితులకు సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు

వాస్తవ తెలంగాణ న్యూస్ : రాజధానికి వరద వస్తుందన్న నేతల నాలుకకు తాళం వేస్తా.. అమరావతిపై ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకోమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. అలాంటప్పుడు చెన్నై, ముంబైలాంటి రాజధానులను మార్చమని చెప్పండి.. ఏ ప్రాంతంలోనైనా వరదలు వస్తాయంటూ పేర్కొన్నారు. బుడమేరు ప్రాంతంలో ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపునకు గడువు ఇస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ బుడమేరు చేపడతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.. విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో రెచ్చగొడుతున్నారంటూ మండిపడ్డారు. ఎన్డీఏ కూటమికి విశాఖ చాలా ముఖ్యమైన నగరమన్నారు. కేంద్రమంత్రి కుమారస్వామితో మాట్లాడామని.. డబ్బులు ఇచ్చి ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్తామని చెపాప్రన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడతామన్నారు.మంగళవారం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు.. వరద బాధితులకు సాయం ప్రకటించారు. 179 సచివాలయాల పరిధిలో ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. ఇంటికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. చరిత్రలో తొలిసారి ఇంటికి రూ.25వేలు ఇస్తున్నామన్నారు. ఫస్ట్, సెకండ్ ఫ్లోర్ వారికి రూ.10 వేల సాయం.. చిన్న వ్యాపారులకు రూ.25 వేల సాయం అందిస్తామన్నారు. %మీావీజు% టర్నోవర్ రూ.40 లక్షలలోపు ఉంటే రూ.50 వేలు, రూ.40 లక్షల నుంచి 1.5 కోట్ల టర్నోవర్ వరకు రూ.లక్ష, అంతకు మించి టర్నోవర్ ఉంటే రూ.లక్షన్నర సాయం అందిస్తామని చెప్పారు.పాడైన త్రీ వీలర్స్‌కి రూ.10 వేల సాయం, టూ వీలర్స్‌కి రూ.3 వేలు సాయం అందిస్తామని చంద్రబాబు చెప్పారు. అవసరమైన వారికి తోపుడు బండ్లు ఉచితంగా ఇస్తామన్నారు. చేనేత కార్మికులకు రూ.15 వేల సాయం, కిరాణాషాపులకు రూ.25 వేల సాయం, పాక్షికంగా దెబ్బతిన్న ఫిషింగ్ బోట్లకు రూ.9 వేలు, పూర్తిగా దెబ్బతిన్న బోట్లకు రూ.20 వేల సాయం అందిస్తామని చెప్పారు.దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10 వేలు సాయం అందిస్తామని చంద్రబాబు చెప్పారు. హెక్టార్‌కు రూ.25 వేలు సాయం అందిస్తామన్నారు. పంట రుణాలను రీ షెడ్యూల్ చేయాలని చెప్పారు. వ్యాపారుల రుణాలకు ఏడాది మారటోరియం ఇస్తామన్నారు.త్వరలోనే ఆపరేషన్ బుడమేరు మొదలుపెడతామని.. రేపు కేబినెట్‌లో ఈ అంశంపై చర్చిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.



# రాజకీయ దురుద్దేశంతోనే తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించారు: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మల్లాపూర్, సెప్టెంబర్ 17( వాస్తవ తెలంగాణ ): సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్



డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన కొనసాగుతోంది : మందముల పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, సెప్టెంబర్ 17 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ తో పాటు పలు ప్రాంతాలలో జెండాను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17ను సీఎం రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో, ప్రజా పాలన జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధినే లక్ష్యంగా రేవంత్ రెడ్డి గారు ప్రజలకు సుభిక్షంమైన పాలన అందిస్తున్నట్టుగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిది తోఫిక్ ,బొపన్నగారి సుధాకర్ రెడ్డి ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ ,సూర్వి మురళి గౌడ్ కొంపల్లి బాలరాజ్ ,లింగంపల్లి రామకృష్ణ ,నాచారం ,హబ్సిగూడ ,రామంతాపూర్ ఉప్పల్ చిల్కానగర్ ,డివిజన్ అధ్యక్షులు మల్కాలపల్లి రాజేష్, బకారం లక్ష్మణ్,ఎం డి రఫిక్, విజయ్ కుమార్, శ్రీకాంత్ గౌడ్, కృష్ణ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రాంరెడ్డి, నూతనకంటి రాజు, మహేష్ యాదవ్, రమేష్ గౌడ్, మామిడాల రాజి రెడ్డి, గుంతల శేఖర్ రెడ్డి, యూసఫ్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీమంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మామిడాల సంతోష్ రెడ్డి, గురువు, టోనీ ఫ్రాన్సెస్,ఉపేందర్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, తుమ్మల దేవి రెడ్డి,అలుగుల అనీల్ కుమార్, ఆల్వాల్ భాస్కర్, జనగాం రామకృష్ణ, అన్వార్ పాషా, ఆఫ్జాల్ భాయ్, నాగూర్ బాషా, ప్రశాంత్ రెడ్డి,నర్సింగ్ రావు, షారుఫుద్దీన్,చెంద్రశేఖర్ రెడ్డి,సుక్క



జీవన్,ప్రేమ్,భాస్కర్ రెడ్డి, %ఎష్ట్ర% శ్రీనివాస్, రత్నం, ఎం సురేష్ యాదవ్, తుమ్మల రాజేందర్ రెడ్డి, వెంకటేష్ సెట్,సందీప్, భాస్కర్, జంగయ్య, ఎస్ జంగయ్య, షాగా శ్రీధర్, విజయ్, అరుణ్ సాయి, బెస్త భాస్కర్, సతీష్ గౌడ్, నాగ మల్లయ్య, శంకర్ గౌడ్,బొట్టు రాజేష్,నల్లవెల్లి మహేందర్,పల్లె రమేష్, పిట్టల సాయిలు, పాస్తం శ్రీరాములు, తూర్పటి జంగయ్య,సోను గౌడ్, సుబ్బారావు, రాజేష్, నవీన్,అంజయ్య,భాస్కర్,రాధా కృష్ణ,ధర్మ నాయక్, లక్ష్మి నారాయణ, వెంకటేష్, రవి కుమార్, రాజన్న,మురళి ముదిరాజ్, లక్ష్మా రెడ్డి, వాసు, రాఘవేంద్ర ప్రసాద్,మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి , ప్రేమలత , బండారు జ్యోతి , విజయ , శోభ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ ,మహిళ కాంగ్రెస్ నాయకులు

# విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన హబ్సిగూడ బిజెపి డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్



హబ్సిగూడ, సెప్టెంబర్ 17( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ హబ్సిగూడ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ రామంతపూర్ ప్రధాన రహదారిలో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది. పరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలకు డివిజన్ లోని నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ పటేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి , చింతకింది ప్రవీణ్,పిసరి శంకర్ హరిబాబు,అల్కాపురి సురేష్ ,కట్ట భాస్కర్ ,భానోత్ రమేష్ నాయక్ మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు రాగి లతా వెంకటరెడ్డి, సాధినేని గీత,మట్ట అరవింద్ గౌడ్, అనంతోజు శ్రీనివాసచారి,తదితరులు పాల్గొన్నారు.



# శోభాయాత్రకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఆకారపు అరుణ్ పటేల్



**-నేడు వెంకట్ రెడ్డి నగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శోభాయాత్ర**



**రామంతాపూర్ సెప్టెంబర్ 17( వాస్తవ తెలంగాణ ):** వెంకట్ రెడ్డి నగర్ యూత్ అసోసియేషన్ 24వ వార్షికోత్సవ సందర్భంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఈ నెల 18వ తేదీ బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ తెలియజేశారు. ఈ శోభాయాత్రకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి ఆకారపు అరుణ్ పటేల్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా వెంకట్ రెడ్డి నగర్ లో పెద్ద ఎత్తున గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పెద్ద ఎత్తున నిర్వహించే ఈ శోభాయాత్రకు ముఖ్యమంత్రి వస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈసారి వెంకట్ రెడ్డి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడిని నిమజ్జనం కోసం లక్నవరం తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆకారపు అరుణ్ పటేల్ యువసేన ప్రతినిధులు శివ, గణేష్, వంశి, భాను, భాస్కర్, సాయి, ఉదయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి జాతీయ జెండా ఆవిష్కరించిన :కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్




చిలుకానగర్, సెప్టెంబర్ 17( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్లోని బీరప్ప గడ్డ మోడ్రన్ లైబ్రరీ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ భవన్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సచివాలయం వద్ద తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని



పెట్టి, తెలంగాణ తల్లిని అవమానపరిచారని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ ,ఫోటో బాలు,శ్యామ్,ఆకాష్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ గణపతి లడ్డు వేలం..



## 6.85 లక్షలకు లడ్డు కైవసం చేసుకున్న గరిక శివానంద్

రామంతాపూర్, సెప్టెంబర్ 17( వాస్తవ తెలంగాణ ): శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామంతపూర్ ప్రధాన రహదారిపై ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. గత 31 సంవత్సరాలు నుండి రామంతాపూర్ మెయిన్ రోడ్ లో నెలకొల్పుతూ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం లడ్డు వేలం పాటలో గరిక శివానంద్ రూ.6.85 వేలు రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధి బండారు వెంకట్రావు మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా శ్రీ లక్ష్మీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గణేష్ నవ రాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, సెప్టెంబర్ 17 ( వాస్తవ తెలంగాణ ): గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ భరత్ నగర్ హనుమాన్ దేవాలయం లో మోత్కూరి శ్రీహిత్ (బాబీ )ఏర్పాటు చేసినా మహా గణనాధుని మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలడుగు లక్ష్మణ్ ,రాఘవేందర్ ,హనుమంత్ ,జీతు ,నరేష్ అసోసియేషన్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తెలంగాణ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలనుకున్న ప్రదేశంలో స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని దెబ్బతిసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం పై నిరసన తెలియజేస్తూ మంగళవారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్ చారి, ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్ రావు, నాయకులు కిష్టారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బురాన్, సత్తార్, మామిండ్ల అనిల్ కుమార్, కుమ్మరి చెలిమెల జయరాం, తలారి బాలేష్, కిష్టాపూర్ రవి, తాటి విశ్వం, నాని, బంధేలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గోపూజ





కాప్రా, సెప్టెంబర్ 17( వాస్తవ తెలంగాణ ): కాప్రా డివిజన్ భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం అనంత పద్మనాభ చతుర్దశి సందర్భంగా లలితా దేవి దేవాలయం అశోక్ మణిపురి కాలనీ, నేతాజీ నగర్ చౌరస్తా దగ్గర కాప్రా డివిజన్ లో గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కో కన్వీనర్స్ కమల పంత్, కొప్పుల కుమార్, భానుమతి, అమిత్, గీతా గురు మహిళా భక్తులు గోపూజ కార్యక్రమంలో పాల్గొని గోమాత ఆశీస్సులు అందుకున్నారు.

# ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం





ఉప్పల్, సెప్టెంబర్ 17( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి స్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ సుమారు 5000 మందికి అన్నదానం నిర్వహించినట్లు ప్రతి ఏడు లాగే ఈసారి నిర్వహించామని చెప్పారు. నిమజ్జనానికి వెళ్లే గణనాధులకు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు స్వాగత వేదిక ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు బోరంపేట రామరాజు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, మేదిని రాజు, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రామ్ రెడ్డి, చింతల నరసింహా రెడ్డి, సుక్క కిరణ్, లింగంపల్లి అనిల్, అల్వాల నాగరాజు, అల్వాల నాగరాజు, గంధం సంపత్, అలెగ్జాండర్, నరేష్ నర్సింగోజు, అలె నరేందర్, పంగా మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, కాడిగే శేఖర్, సాయి రాజ్ రెడ్డి, బాబు, జహంగీర్, లింగంపల్లి పాపి, సతీష్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, కటికం రాజశేఖర్, గంగి శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ గణేష్ ఉత్సవసమితి అద్వర్యం లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి







ఉప్పల్, సెప్టెంబర్ 17 (వాస్తవ తెలంగాణ ): గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ దగ్గర ఏర్పాటు చేసిన చేసినా మహా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మందముల పరమేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ముస్తి ప్రభాకర్ ,మంద సుమన్ రెడ్డి ,పాలకుర్తి ప్రవీణ్ ,తులసి లింగాల ఐలేష్ ,సంతోష్ , పాలడుగు లక్ష్మణ్ ,మంద మురళీకృష్ణ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి ,హనుమంత్ ,రాఘవేందర్ గుప్తా ,కాలనీ అసోసియేషన్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి వెళ్లే గణనాధులకు స్వాగతం పలికిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**-అలరించిన జబర్దస్త్ టీం సాంస్కృతిక కార్యక్రమాలు**

ఉప్పల్, సెప్టెంబర్ 17 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితిలి ఆధ్వర్యంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్ లో గణనాధులకు ఘనంగా స్వాగతం వేదిక ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై గణనాధులకు స్వాగతం పలికారు. వేదికపై ఏర్పాటుచేసిన కెవ్వు కార్తీక్ జబర్దస్త్ టీం పాల్గొని నవ్వులు పూయించారు. సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు బోరంపేట రామరాజు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, మేదిని రాజు, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రామ్ రెడ్డి, చింతల నరసింహ రెడ్డి, సుక్క కిరణ్, లింగంపల్లి అనిల్, అల్వాల నాగరాజు, అల్వాల నాగరాజు, గంధం సంపత్, అలెగ్జాండర్, నరేష్ నర్సింగోజు, అలె నరేందర్, పంగా మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, కాడిగే శేఖర్, సాయి రాజ్ రెడ్డి, బాబు, జహంగీర్, లింగంపల్లి పాపి, సతీష్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, కటికం రాజశేఖర్, గంగి శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేషులకు ఘన స్వాగతం

**రామంతాపూర్ భాగ్యనగర్ ఉత్సవసమితి ఏర్పాటు చేసిన స్వాగత వేదికకు హాజరైన ఎంపీఆర్**





**రామంతాపూర్, సెప్టెంబర్ 17 ( వాస్తవ తెలంగాణ ):** రామంతాపూర్ భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందమల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. నిమజ్జనానికి తరలి వెళ్ళే గణనాధులకు వేదిక పై నుంచి నిర్వాహకుల తో కలిసి ఘన స్వాగతం పలికారు. గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని మంగళవారం రామంతాపూర్ భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వాగత వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీఆర్ నిర్వాహకులను అభినందించారు. అనంతరం నిర్వాహకులు ఎంపీఆర్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వేదిక నిర్వాహకులు తిండేరు హనుమంత్ రావు ,బాలరాజ్ యాదవ్ ,సాయి ,రమేష్ కుమార్ ,వర్మ ,మల్లకొండ రెడ్డి ,ఉపేందర్ రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ ,పాలడుగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# గణనాథులకు జన సమితి ఘన స్వాగతం





హైదరాబాద్, సెప్టెంబర్ 17( వాస్తవ తెలంగాణ ): వినాయక నిమజ్జ ఉత్సవాలను పురస్కరించుకొని అంబర్ పేట నియోజకవర్గం నుంచి ట్యాంక్ బండ్ కు తరలి వెళ్తున్న గణనాధులకు తెలంగాణ జన సమితి అంబర్పేట నియోజకవర్గం ఇంచార్జ్ జస్వంత్ కుమార్ స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. చే నెంబర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన వేదిక వద్దకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య ముఖ్యఅతిథిగా హాజరై గననాధులకు స్వాగతం పలికారు. స్వాగత వేదిక ఏర్పాటు చేసిన వారిలో అంబర్పేట నియోజకవర్గం తెలంగాణ జన సమితి నాయకులు సాయి, భాషా, అరుణ్, నవీన్, చిరంజీవి, వెంకటేష్ తదితరులు ఉన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు సురేష్ కుమార్, లక్ష్మణ్ ,జైపాల్ రెడ్డి ,కాకునూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీ పాలన ప్రపంచానికి దిక్సూచి





**అభివృద్ధి సంక్షేమమే ప్రధాని ధ్యేయం**
**గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్**

గూడూరు, వాస్తవ తెలంగాణ: భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న పాల విధానాలు ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మారిందన్నారు. గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవార ప్రధాని నరేంద్ర మోడీ 74సిజన్మదిన వేడుకలను గూడూర అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాల కృష్ణ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సెంటర్లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులగా హాజరైన గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్, తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్ప, నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డిల చేతుల మీదుగా భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం గూడూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నిర్వహించిన బ్లడ్ క్యాంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భం ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ బలమైన ప్రధానిగా ఎదిగి దేశభద్రత దేశ రక్షణ కోసం కష్టపడుతూ అనేక పథకాలను ప్రవేశ పెడుతూ, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన చేయడం భారతీయ ప్రజల అదృష్టం అన్నారు. దేశంలోను, రాష్ట్రంలోను కూటమి గవర్నమెంట్ ఏర్పడి మూడు నెలల దాటింది ఇప్పటికీ భారీ మొత్తంలో మన ఆంధ్ర రాష్ట్రానికి ఎక్కువ నిధులు కేటాయించడం రాష్ట్ర అభివృద్ధికి మార్గంగా ఉందన్నారు. తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన వికషిత్ భారత్, పేదలు, అట్టడుగు వర్గాలకు చేయూత, రైతు సంక్షోమానికి భరోసా, నారి శక్తికి నూతన ఉత్తేజం, భారతదేశ అమృత తరానికి సాధికారత. అందరికీ అందుబాటులో తక్కువ ధరలకు ఆరోగ్య రక్షణ, దేశానికి తొలి ప్రాధాన్యత, విదేశాంగ రూపకల్పన చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కరే అన్నారు. ఈ జన్మదినం వేడుకలలో నియోజకవర్గ కో కన్వీనర్ నరేంద్ర, గూడూరు టౌన్ యువ నాయకుడు కే దయాకర్, పట్టణ ఉపాధ్యక్షులు.. నంది మండలం రవీంద్ర రాజు, గుమ్మడి శ్రీనివాసులు, ఐ సురేష్ బాబు,బల్లి ప్రభాకర్ రావు, డాక్టర్ మహేష్, టౌన్ ఓ బి సి అధ్యక్షులు కటికాల సురేష్, ప్రధాన కార్యదర్శి శివ. టౌన్ సీనియర్ బిజెపి నాయకుడు శోభన్ కుమార్. బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి కొరకు విశ్వకర్మ యజ్ఞం మహోత్సవ నిర్వహణ





**మేడ్చల్ జిల్లా విశ్వకర్మ సంఘం అధ్యక్షులు దేవరకొండ వీరాచారి**

బోడుప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్ : విశ్వకర్మ జయంతిని పుర-స్కరించుకుని శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ పూజా కార్యక్రమం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విశ్వకర్మ మందిరంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ వీరాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ సృష్టికర్త అయినటువంటి విశ్వకర్మ భగవానుడు ప్రపంచానికి పనిముట్లు అందించి మానవుడి జననం నుంచి తనువు చాలించేవరకు మానవ మనుగడకు అవసరమైన అన్ని వస్తువులను సృష్టించినటువంటి మహోన్నత దైవమని అలాంటి విశ్వకర్మ భగవానుడి యొక్క జయంతి యావత్ మానవాళికి పండగరోజని ఆయన పేర్కొన్నారు. బోడుప్పల్లో విశ్వకర్మ మందిర నిర్మాణం కోసం తన పూర్తి మద్ధతును తెలియపరచి త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ పెద్దలతో అభివృద్ధి పనులను ప్రారంభింపజేసేందుకు కృషిచేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యుడు తోటకూర వజ్రెష్ యాదవ్ వెల్లడించినట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ విశ్వకర్మ సంఘం తరపున ఉప్పల్ భగాయత్లో నిర్వహించిన విశ్వకర్మ భగవానుడి పూజ కార్యక్రమాలతో పాటు మేడిపల్లి మరియు కీసర మండలంలోని వివిధ విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవాలలో పాల్గొనడం జరిగిందని, సెప్టెంబర్ 22వ తేదీన ఉప్పల్ భగాయత్ వేదికగా విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవ కార్యక్రమం జరగనుందని ఆ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని భగవానుడి కృపకు పాత్రులు కాగలరని ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి కిషన్ చారి ఉపాధ్యక్షులు పారిపల్లి నాగభూషణాచారి వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటోజు భిక్షమాచారి కోశాధికారి కాసోజు నరసింహాచారి సలహాదారులు అంజనా చారి ప్రభాకర్ చారి పోలోజు యాదగిరి చారి దేవరకొండ వెంకటాచారి పారిపల్లి అనిల్ చారి నరేందర్ చారి వెంకటేశం చారి రమేష్ చారి తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి నాయకురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో

# తెలంగాణ విమోచన దినోత్సవం

రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని స్థానిక గోదావరిఖని శివాజీనగర్ బీజేపీ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.



సోమారపు లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమారపు లావణ్య హాజరై ముందుగా భరతమాత చిత్రపటానికి పూలమాల వేసి బీజేపీ నాయకులు కలిసి కొబ్బరికాయ కొట్టి నా అనంతరం సోమారపు లావణ్య జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం 1947 లో వచ్చినప్పటికీ, హైదరాబాద్ తెలంగాణ నిజాం, మరియు రాజకారులు లో బందీ గా ఉన్న తెలంగాణను సర్దార్ వల్లబాయి పటేల్ గారి చొరవతో తెలంగాణ ని నిజం పరిపాలనుంచి విముక్తు చేసినటువంటి ఈ రోజు అని, ఎందరో బలిదానాల్తో విముక్తి చెందిందిఅని చరిత్రను గుర్తుకు చేస్తూ బీజేపీ ప్రభుత్వం లో కి వస్తే సెప్టెంబర్ 17 నీ అధికారికంగా ఉత్సవాసవాలు నిర్వతిస్తుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుల్వ లక్ష్మీనారాయణ పద్మ, శివరాం, సుధీర్ ,బూడిద రమేష్, కిషన్ రావు, సునీల్, శివ, సుధీర్, బీఎంఎస్ నాయకులు శ్యామ్, కుమారస్వామి, సతీష్, మేడిరాజు, రాజేంద్ర, రామ్మోహన్, సంపూర్ణ, అపర్ణ, పావని అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరామ కళామందిరం విఘ్నేశ్వరుడి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న బీసీవై పార్టీ



**జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్**

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీరామ కళామందిరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విగ్నేశ్వరుని ఉత్సవాల్లో పాల్గొన్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి శాలువాతో సన్మానించి ఆ యొక్క గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చేసే ప్రతి కార్యంలో విజయాన్ని ప్రార్థించాలని తెలియజేశారు అదేవిధంగా శ్రీరామ కళామందిరం ఆలయ కమిటీ భక్త బృందం వారికి శాలువాతో ఘనంగా సత్కరించి గణనాథుని వేడుకలను సాంప్రదాయ బద్ధంగా భజన, భజంత్రీలతో సాంస్కృతిని తెలియడం నేటి తరానికి ఎంతో ఆనందదాయకమని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో సదాశివపేట మాజీమున్సిపల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్ పటేల్, మున్సిపల్ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథము, మాజీకౌన్సిలర్ చీల మల్లన్న, శ్రీరామ కళామందిరం ఆలయ సేవకులు రవీంద్రనాథ్ గారు మరియు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

చోట కుర్//వాస్తవ తెలంగాణ న్యూస్. కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 17 :సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలో మంగళవారం రోజున ఎంపీడీవో కార్యాలయల వద్ద మండల ప్రత్యేక అధికారి బాల్రాజ్ తాసిల్దార్ కార్యాలయం వద్ద కృష్ణ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ది ఏవో చైతన్య, జాతీయ జెండాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వివిధ అధికారులు పార్టీ నాయకులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సిసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆహ్వాన పత్రం



చేగుంట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్ : మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో, సీసీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కి ,ఆహ్వాన పత్రాన్ని ,అందజేసిన సిసిఎల్ టోర్నమెంట్ కమిటీ. చేగుంట పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానున్నది. అక్టోబర్ 18న భారీ గ్రాండ్ గా సిసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నది. ఈ కార్యక్రమంలో సిసిఎల్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ముఖిత్, వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ ఎత్తేశం,సిసిఎల్ టోర్నమెంట్, కమిటీ సభ్యులు ,పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జండా ఆవిష్కరించిన శంకర్పల్లి బిజెపి మున్సిపల్ నాయకులు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా శంకర్పల్లి మున్సిపాలిటీలోని సింగపురం వార్డులో బిజెపి బీసీ మోర్చా నాయకులు ముత్యం శ్రీశైలం గౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శంకర్పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బీర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నవాబుల పాలనుండి విముక్తి చెందిన రోజుగా సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గొల్లపల్లి మల్లేష్, రవి ప్రకాశ్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, చెన్నారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మరియు సింగపూర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ఎస్పీ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం: సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పి రూపేష్ జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందన స్వీకారాన్ని స్వీకరించారు. జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ ప్రజా పాలన సీఎం ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది త్యాగాల ఫలితమే ఈ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం అని ఆయన తెలిపారు. త్యాగాలకు మారుపేరైనటువంటి తెలంగాణలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. నేరుగా ప్రజల వద్దకు వచ్చి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పి రూపేష్ తెలిపారు ఇలాంటి అప్పుడు 75 సంవత్సరాల నుంచి ఎప్పుడు లేని విధంగా ఇప్పుడు ప్రజల వద్దకు వెళ్లి ప్రజాపాలన చేయడం అనేది గర్వించదగ్గ విషయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావు, డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, పోలీస్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జన్మదిన రోజున సేవా కార్యక్రమాలు




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తెలిపారు. సంగారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను మంగళవారం పంపిణీ చేశారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇలాంటి అంగు ఆర్భాటాలు లేకుండా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 సంవత్సరాలు భారతదేశాన్ని ముందుకు తీసుకుపోతున్నటువంటి గౌరవ ప్రధానమంత్రి జన్మదిన రోజున సేవా కార్యక్రమాలు చేయడం తప్పు లేదని ఆమె తెలిపారు. పది సంవత్సరాలు ప్రధానిగా చేసినటువంటి నరేంద్ర మోడీని ప్రధాన వివిధ దేశాలు ఆయనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంటి మనిషి భారతదేశానికి అవసరమని అన్ని దేశాలు కోరుతున్నాయని ఆమె తెలిపారు. ప్రధాని చేపడుతున్నటువంటి పథకాలు ప్రజల్లోకి నేరుగా వెళ్లి ప్రజలు ప్రధాని మళ్ళీ మళ్ళీ ఎన్నుకోవడం ఆశ్చర్యకరమైన విషయమని ఆమె తెలిపారు. ఇలాంటి మహోన్నతం అంటి వ్యక్తి ప్రధాని కావడం మన భారతదేశానికి గర్వకారణం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల ఘనంగా ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు బ్రిటిష్ వలస పాలన నుండి 1947లో స్వాతంత్రాన్ని పొందిన భారతదేశములో తెలుగు ప్రజలు నిజాం పరిపాలన నుండి విముక్తి పొందలేదని, బ్రిటిష్ వాళ్ళు భారతదేశాన్ని భారత పాకిస్తాన్లుగా విభజిస్తూ అప్పటివరకు దేశంలో ఉన్న 500 కు పైగా సంస్థానాలను పై రెండు దేశాలలో ఎక్కడైనా విలీనం కావచ్చుని లేదా స్వతంత్రంగా వ్యవహరించవచ్చుని తెలిపినారు. దీనిని ఆసరాగా చేసుకొని ఆనాటి నిజాం అతని ప్రైవేటు సైన్యమైనటువంటి కాసిం రజ్వి ఆధీనంలోని రజాకార్లు ఆనాటి ఒప్పందాలను ఉల్లంఘించి పాకిస్తాన్లో కలవాలని దురాలోచనను కలిగి ఉండడం జరిగింది. దీనిని గమనించిన భారత ప్రభుత్వం ఆనాటి హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో మేజర్ జనరల్ చౌదరి నాయకత్వంలో హైదరాబాద్ సంస్థానంపై సైనిక చర్యను జరిపింది ఫలితంగా సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ సంస్థానము భారతదేశంలో విలీనమైంది. అనంతరము 1967– 68 కాలములో జరిగిన మొదటి తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ విమోచన దినాన్ని జరపాలని కోరిన నేటి వరకు అది జరగలేదు. 2014లో తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటిసారిగా ప్రజా పాలన దినోత్సవం పేరట ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని, నేటి యువత ఏ లక్ష్యముతో తెలంగాణ ఏర్పడిందో ఆ లక్ష్య సాధన కొరకు పాటుపడుతూ ప్రభుత్వానికి సహకారాన్ని అందిస్తూ ముందుకు సాగినప్పుడే తెలంగాణ రాష్ట్రము భారతదేశంలో ఉన్నత స్థాయిలో అభివృద్ధిని సాధించగలరని తెలిపినారు. ఈ కార్యక్రమములో కళాశాల అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలో మళ్లీ తప్పులు



**పక్క పక్కనే మూడు చోట్ల ముదిరించిన ఒకే వ్యక్తి ఓటు**

చోట కుర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 17 : రాబోయే స్థానిక ఎన్నికల కోసం అధికారులు రూపొందించిన ముసాయిదా ఓటర్ జాబితా గతంలో మాదిరిగానే తప్పుల తడకగా ఉంది ఒకే వ్యక్తి పక్కపక్కనే రెండు మూడు చోట్ల ఓట్లు ముద్రించడం గమనార్హం కొందరి ఇంటి పేరు తండ్రి పేరు కూడా తప్పుగా ముద్రించారు మూడు నాలుగు సంవత్సరాల క్రితం చనిపోయిన వ్యక్తుల ఓటును తొలగించలేదు తాడ్ దన్ పల్లి గ్రామపంచాయతీలో 488 ఓట్లున్నట్లు అధికారులు ముసాయిదా జాబితాను విడుదల చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓటర్ జాబితా ను సరిచేయాలని గ్రామస్తులు కోరారు



# సిద్ధి గణపతి బ్రహ్మోత్సవాల ముగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**ఘనంగా వినాయక నవరాత్రులు బ్రహ్మోత్సవాలు**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, పల్లకి సేవ, రథోత్సవాన్ని ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. హాజరైన సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పాండు, నరసింహారెడ్డి, రాజు, హరి ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, వెంకన్న, ఆలయ ఈవో శశిధర్, స్థానిక నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారి వల్లూరు ప్రాంతీ య మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగిందని వారు తెలిపారు. 77 ఏళ్ల స్వతంత్ర చరిత్రలో తెలంగాణ ప్రత్యేక దినంగా జరుపుకోవడం జంటన్ ఆవిష్కరించుకోవడం ఇదే మొదటిసారి అని వారు తెలిపారు. జాతీయ జెండాను ఆవిష్కరించి నివాళులర్పించిన తర్వాత ప్రజా కార్యక్రమాల గురించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# శంకర్పల్లిలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాలను ఎగురవేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్**

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :శంకర్పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో వెంకయ్య గౌడ్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగరవేసి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిని గుర్తు చేస్తూ చెడుపై పోరాటం చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి దేశ ప్రజలకు విముక్తి కలిగింది కానీ తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలగలేదన్నారు. మాజీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



తెలంగాణ స్వతంత్ర భారతదేశంలో విలీనమైన ఈ రోజును తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించుకోవడం సంతోషకరమని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, తహశీల్దార్ సురేందర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ఇసోజి పేట గ్రామపంచాయతీ వద్ద ఘనంగా ప్రజా పాలన దినోత్సవం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ




పుల్కల్ వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ రవికుమార్ : సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని ఈసోజిపేట గ్రామపంచాయతీ వద్ద ఘనంగా ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తెలిపినారు ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలన నుండి 1947లో స్వాతంత్రాన్ని పొందిన భారతదేశములో తెలుగు ప్రజలు నిజాం పరిపాలన నుండి విముక్తి పొందలేదని, బ్రిటిష్ వాళ్ళు భారతదేశాన్ని భారత పాకిస్తాన్లుగా విభజిస్తూ అప్పటివరకు దేశంలో ఉన్న 500 కు పైగా సంస్థానాలను పై రెండు దేశాలలో ఎక్కడైనా విలీనం కావచ్చుని లేదా స్వతంత్రంగా వ్యవహరించవచ్చుని తెలిపినారు. దీనిని ఆసరాగా చేసుకొని ఆనాటి నిజాం అతని ప్రైవేటు సైన్యమైనటువంటి కాసిం రజ్వి ఆధీనంలోని రజాకార్లు ఆనాటి ఒప్పందాలను ఉల్లంఘించి పాకిస్తాన్లో కలవాలని దురాలోచనను కలిగి ఉండడం జరిగింది. దీనిని గమనించిన భారత ప్రభుత్వం ఆనాటి హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో మేజర్ జనరల్ చౌదరి నాయకత్వంలో హైదరాబాద్ సంస్థానంపై సైనిక చర్యను జరిపింది ఫలితంగా సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ సంస్థానము భారతదేశంలో విలీనమైంది. అనంతరము 1967– 68 కాలములో జరిగిన మొదటి తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ విమోచన దినాన్ని జరపాలని కోరిన నేటి వరకు అది జరగలేదు. 2014లో తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటిసారిగా ప్రజా పాలన దినోత్సవం పేరట ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని, నేటి యువత ఏ లక్ష్యముతో తెలంగాణ ఏర్పడిందో ఆ లక్ష్య సాధన కొరకు పాటుపడుతూ ప్రభుత్వానికి సహకారాన్ని అందిస్తూ ముందుకు సాగినప్పుడే తెలంగాణ రాష్ట్రము భారతదేశంలో ఉన్నత స్థాయిలో అభివృద్ధిని సాధించగలరని అదే స్థాయిలో ఇసోజి పేట గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మీ అందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, మాజీ సర్పంచ్ చర్ల దశరథ్ రెడ్డి ,అంగన్వాడీ టీచర్లు చర్లగంగ, నీరుడి మధులత, ఆశ వర్కర్ సంతోష, వి,వో, ఏ మున్నూరు భవాని, ఆయా మంగలి రాములమ్మ, పంచాయతీ సిబ్బంది శ్రీనివాస్, సాయిలు, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరులను అవమానించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు: తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని మరియు తెలంగాణ శా–సనసభలో ప్రాంగణం లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన ప్రదేశంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి తెలంగాణ అమరవీరులను కించపరిచారు అని 132 జీడిమెట్ల డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూదుల సంపత్ గౌడ్ అన్నారు. పద్మా నగర్ రింగ్ రోడ్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలతో అభిషేకం చేసి ఇప్పటికైనా రేవంత్ రెడ్డి గారు కళ్ళు తెరిచి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే నిర్ణయాలు మానుకొవాలి అని లేకపోతె తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి నిర్ణయాలు చూస్తుంటే మళ్ళీ తెలంగాణ అస్థిత్యం కోసం మరో ఉద్యమం చేయాల్సిన పరిస్థితులు వస్తున్నాయి అని ఇందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 131 మరియు 132 డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి తదుపరి అమరవీరుల స్థూపానికి పూలగుచ్చాలను సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా అరాచక వ్యవస్థనుండి ప్రజాపాలన వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు స్వతంత్ర సమరయోధులందరికీ జోహార్లు అర్పించారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో చేరి నేటికీ 77 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు కార్మిక కర్షక విద్యార్థిని విద్యార్థులకు, జిల్లా ప్రజలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం సంస్కృతిక కార్యక్రమాలు చేసినటువంటి విద్యార్థులకు అవార్డులు ఇచ్చారు. తెలంగాణ విమోచన దినం సందర్భంగా అందరికీ



శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ వచ్చిన సందర్భంగా మొదటిసారిగా తెలంగాణ విమోచన దినం జరుపుకోవడం శుభకార్యం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాధురి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయం జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం సంతోషకరంగణా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పుట్టినరోజు వేడుకలు నిర్వహించవద్దు: ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: ఈ నెల 19న పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం లేదు. కుటుంబ సభ్యులతో కలిసి తిర–ుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకోవడానికి వెళ్లడం జరుగుతుంది. దయచేసి కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని సామాజిక మాధ్యమాల ద్వారా మీ శుభాకాంక్షలు తెలియజేయగలరని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా అనంతపద్మనాభ స్వామి చతుర్దశి వేడుకలు



చోట కుర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 17 :చోట కుర్ మండల పరిధిలోని చక్రియల్ శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో అనంత చతుర్దశి వేడుకలు మంగళవారం నిర్వహించారు స్వామి వార్లకు ఏకదశ శ్రీయుక్త పురుష సూక్త అభిషేకం భవాని రామలింగేశ్వర రుద్రాభిషేకం అనంత వ్రతాలు చేపట్టారు వేద పండితుల మంత్రోస్మరణల మధ్య ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి శ్రీ అనంతపద్మనాభ స్వామి బ్రహ్మోత్సవం పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే ఈ వేడుకలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు తరలివచ్చారు. అనంతరం అన్న ప్రసాద,కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ, నిర్వాహకుడు భానూరి లక్ష్మణ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రోల్లపాటి పాండరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజశేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ హౌసింగ్ అండ్ హౌస్ సైడ్స్ కమిటీ మెంబర్గా అన్వర్ హుస్సేన్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల కార్యవర్గ సమావేశం సోమవారం హైదరాబాదులోని బషీర్బాగ్ యూనియన్ కార్యాలయంలో జరిగినది. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి దేవులపల్లి అమర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామనారాయణ, రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రస్థాయి అనుబంధ కమిటీలను కార్యవర్గం ఆమోదించింది. సంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ అన్వర్ హుస్సేన్ ను జర్నలిస్టుల హౌసింగ్ మరియు హౌస్ సైడ్స్ రాష్ట్రస్థాయి కమిటీలో సభ్యుడిగా నామినేట్ చేస్తూ కార్యవర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన అన్వర్ హుస్సేన్ ను, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ఏకే పైసల్, జిల్లా అధ్యక్షులు టి యు డబ్ల్యూ జే యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు అభినందించారు.

# గోవుల ప్రేమికుడు, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.

**పశుగ్రాసం ఉచ్చితంగా అందించినా చైర్మన్ చంద్రారెడ్డి..**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినా రోజూ సందర్భంగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి గోపికృష్ణ కాలనీ వేణుగోపాల స్వామి గుడి గోశాలకు ఒక ట్రక్ పశుగ్రాసం కోసం (వరి గడ్డి) 21,000/వేల రూపాయలు విరాళం ఆలయ చైర్మన్ జానకి రామ్ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ దేశం తన కుటుంబమని భావించి పరిపాలన సుపరిపాలనగా కొనసాగిస్తున్నా నరేంద్ర మోడీ జన్మదిన జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ గోవును రక్షించాలి అని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ బిజెపి ప్రధాన కార్యదర్శి రామక్కపేట రవీందర్ రెడ్డి టీ,సూర్య శేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి జూపల్లి నరేష్, పిసిరి పవన్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు బిజెపి కార్యకర్తలు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# కాంగ్రెస్ తోనే రాష్ట్రం అభివృద్ధి నిర్మలారెడ్డి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: కాంగ్రెస్ తోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలారెడ్డి అన్నారు. ప్రజా పాలన సందర్భంగా సంగారెడ్డి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను ప్రజాపాలనలో అన్ని ఒకటి వెనుక ఒకటి ముఖ్యమంత్రి గారు అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రజా పాలన అనుగుణంగా 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆమె జెండా ఎగురవేసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమని ఏర్పాటుతో కూడా కాదని ఆమె తెలిపారు. ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేస్తుందని ఇది రైతుల పార్టీ అని ప్రజల పార్టీ అని ప్రజలకు ఏ అవసరాలు ఉన్న ప్రజల ఇబ్బందులు తీర్చే పార్టీ కాంగ్రెస్ ఒకటే అని ఆమె తెలిపారు. ఎన్ని పార్టీలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి పనులు ఎక్కడ పోవని ఆమె తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:

మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ , అడిషనల్ ఎస్పీ మహేందర్ మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ,లతో కలిసి ముఖ్య అతిథిగా వ్యవసాయ మరియు రైతు సంక్షేమ చైర్మన్ కోదండ రెడ్డి పాల్గొని, ముందుగా అమరవీరుల స్థూపం వద్ద అంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ వ్యవసా–య మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన చైర్మన్ కోదండ రెడ్డి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. త్యాగాల ఫలితమే తెలంగాణ అని, తెలంగాణ అంటేనే మిశ్రమ సంస్కృతి ఉన్నదని ప్రజా పరిపాలన వైపు అడుగులు వేస్తూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులకు జోహార్లు తెలిపారు. స్వేచ్ఛ స్వతంత్రం ప్రజాస్వామ్యం మన సొంతం కావడానికి తెలంగాణ గడ్డమీద ఎంతోమంది త్యాగాలు చేశారు ఆ త్యాగాలు ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందని వివరించారు. నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిస్తున్నామని వివరించారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తూ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అంకితభావంతో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాలనయంత్రంగానికి అభినందనలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై పాటల రూపంలో సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను అలరించాయి ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



ఆర్సిపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: రామచంద్రాపురం పరిధిలోని భారతీయ నగర్ లో బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు నందా రెడ్డి రజిని, మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత, రణామచంద్రపురం మహిళా మోర్చా అధ్యక్షురాలు బసమ్మ, గీత, మల్లేష్, లక్ష్మణ్ గౌడ్, రాములు, జనార్ధన్ చారి, నారాయణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన మెదక్ ఆర్డీవో రమాదేవి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: స్థానిక మెదక్ ఆర్డీవో కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆర్డీవో రమాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగ ఫలితం వల్ల రాష్ట్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విభిన్న మతాలు కులాలు కలిసి ఉంటాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్రిశూల్ యువజన సంఘం ఆధ్వర్యంలో అతి ఘనంగా గణేష్ నిమజ్జనం



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్ 2 లోని రోడ్డు నెంబర్ 21 త్రిశూల్ యువజన సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గణేష్ నిమర్జనం కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 సంవత్సరాల నుండి గణేష్ నవరాత్రులు ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన త్రిశూల్ యువజన సంఘం సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు మహిళలు ఆటపాటలతో అలరించారు, గణేష్ లడ్డు పాట వరప్రసాద్105000,రాజేశ్వర్ రెడ్డి 104000 పాడడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టా లక్ష్మణ్, భాగ్యలక్ష్మి, అనిల్ కుమార్, ఆదిత్య త్రిశూల యువజన సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే తెలంగాణ : పిఎసిఎస్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణ ప్రాథమిక సహకార సంగం కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొక్కొండ దీపక్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో అమరుల వీరుల త్యాగ ఫలితం వల్ల రాష్ట్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విభిన్న మతాలు కులాలు కలిసి ఉంటాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దినేష్ రెడ్డి, యాద గౌడ్ , సొసైటీ సభ్యులు , అధికారులు, అనధికారులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794